# బండి భగీరథ్ కేసులో ప్రభుత్వం మౌనం వీడాలి

- బీఆర్ఎస్ నేత వెంకటేష్
- పోక్సో కేసులో తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్
- మహిళల భద్రతపై ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకోవాలి



7

వాస్తవాలు పలుకు DD9 వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం 12-05-2026



# వైద్యో నారాయణకి నిలువెత్తు నిదర్శనం

## పేదల పాలిట ప్రాణదాత

- పేదలకు అండగా డాక్టర్ రంజిత్ కుమార్
- కాటాపురం పీహెచ్‌సీలో మెరుగైన వైద్యం
- రోజుకు 300 మందికి పైగా వైద్యసేవలు
- ములుగు ఆసుపత్రిలో గర్భిణికి అత్యవసర ఆపరేషన్

8



ఈ కాలంలో వైద్యం వ్యాపారంగా మారిపోయిందనే విమర్శలు తరచూ వినిపిస్తున్న వేళ... ఇంకా మానవత్వంతో, సేవాభావంతో పనిచేసే వైద్యులు ఉన్నారనే విషయాన్ని ములుగు జిల్లా మరోసారి నిరూపించింది. పేదల బాధను తమ బాధగా భావిస్తూ, ప్రాణాలను కాపాడటానికే వైద్య వృత్తి అన్న నమ్మకంతో సేవలందిస్తున్న కాటాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రంజిత్ కుమార్ నిజంగా "వైద్యో నారాయణో హరి" అన్న మాటకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు.

ఏటూర్ నాగారం క్రైమ్,మే 11,(డిడి9 వార్త)



మణుగూరులో కనువిందు చేస్తున్న

## మే పుష్పం...!

ఆసక్తిగా తిలకించి ఆనందం వ్యక్తం చేస్తున్న స్థానికులు.

6

# ఎండతగలకుండా భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు



6

- కాళ్లుకాలకుండా టార్పేట్లు ఏర్పాట్లు..
- ఎండ తగలకుండా గద్దెల ఆవరణలో చలువ పందిళ్లు,,,

# గంజాయి డబ్బుల కోసం యువకుడు దారుణ హత్య

- సీసీటీవీ,సాంకేతిక ఆధారాలతో నిందితుల గుర్తింపు
- ఎనిమిది మంది నిందితుల అరెస్ట్

7



# భవిత కేంద్రం ప్రారంభించిన-సర్పంచ్ ఆంగోతు రవికుమార్ నాయక్

**డిడి9వార్త / పెద్దపల్లి మే 12:**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టిటిపిఎస్ అంతర్గం గ్రామంలోని మండల ప్రజాపరిషతు ఉన్నత పాఠశాల లో ఐ ఇ ఆర్ పి మాలతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సర్పంచ్ ఆంగోత్ రవికుమార్ నాయక్ హాజరై భవిత కేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ అంగోత్ రవికుమార్ నాయక్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని వికలాంగులు అంటే ఇందులో సుమారు 21 రకాలకు సంబంధించిన బాల, బాలికలు ఉండడం జరుగుతుంది. వీరిని దృష్టిలో పెట్టుకొని మూగ,




వినికిడి లోపం, మతి స్థిమితం లేని వారు ఇంకా అనేక రకాల వ్యాధులకు సంబంధించిన వీరికి ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేసి ప్రతిరోజు పాఠశాల సమయం ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంకాలం నాలుగు గంటల వరకు విద్యతోపాటు శారీరకంగా, మానసికంగా ఎదుగుదలకు ఎవరెవరికి ఏ రకంగా విద్యను, కల్చరల్ ప్రోగ్రామ్స్ ద్వారా వారికి అర్థమయ్యే విధంగా సంబంధిత ఉపాధ్యాయులు వారికి నేర్పడం జరుగుతుంది.దీని ద్వారా సంబంధిత బాల, బాలికలు శారీరకంగా, మానసికంగా ఎదిగి ఒక గొప్ప మేధావులుగా తయారవుతారని సర్పంచ్ ఆంగోతు రవికుమార్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆంగోత్ రవికుమార్ నాయక్ , ఎం ఈ ఓ ముక్కెర సంగీత,ఐ ఇ ఆర్ పి మాలతి,రేణుక, సి సి ఒ శ్రీధర్,ఎం ఐ ఎస్ జ్యోతి,సి ఆర్ పి శ్రీనివాస్ ,పంచాయతీ కార్యదర్శి అంకం రవికుమార్, ఉప సర్పంచ్ ఉష, వార్డు సభ్యులు బాణాల శ్రీకాంత్, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం

- **ప్రజాదివాస్‌లో ఎస్పీ**

**భూపాలపల్లి మే 11 ( డిడి 9వార్త )**

భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన పిర్యాదుదారుల నుండి వచ్చిన ఫిర్యాదులను ఎస్పీ సంకీర్త్ స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

ప్రతి సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని పరిష్కరిస్తున్నామని, ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.





# తెలంగాణ విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎడ్యుకేషన్ వీక్ ప్రారంభం

**వాజేడు, మే 11 (డీడీ9 వార్త):**

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల భాగస్వామ్యంతో మే 11 నుండి మే 17 వరకు ఏడు రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాజేడు నాగారం ప్రాంగణంలో తరగతి గదులు, ప్రయోగశాలలు మరియు మరుగుదొడ్లను శుభ్రపరిచారు. అనంతరం మండల విద్యావనరుల కేంద్రంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించి ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలని సూచించారు.

ఏడు రోజుల కార్యక్రమాలకు సంబంధించిన రోజువారీ డాక్యుమెంటేషన్ తయారు చేసి సమర్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే మే 13న జిల్లాస్థాయిలో సర్పంచులు మరియు ప్రజా ప్రతినిధులతో వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోదెబోయిన స్వరూప, మండల విద్యా శాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఏజెన్సీ రైతులకు ఉచిత బోరు కరెంటు కనెక్షన్లు కల్పించాలి

- **లాభదాయక పంటల సాగుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి**
- **లక్కినేని సురేందర్ రావు, భూక్యా దళ్ సింగ్ నాయక్**

**భద్రాచలం, మే 11 డిడి9 వార్త**

టేకులపల్లి మండలంలోని ఏజెన్సీ ప్రాంత రైతులకు ఉచిత బోరు విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయాలని, గిరిజన రైతులకు లాభదాయకమైన పంటల సాగుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని పీఏసీఎస్ చైర్మన్ టేకులపల్లి లక్కినేని సురేందర్‌రావు, జిల్లా బీఆర్ఎస్ నాయకులు భూక్యా దళ్ సింగ్ నాయక్ లు ఐటీడీఏ పీవో రాహుల్‌కు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాల్లో ఎన్నో సంవత్సరాలుగా గిరిజన రైతులు తక్కువ ఆదాయం వచ్చే సంప్రదాయ పంటలనే సాగు చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం సాగు చేస్తున్న కొన్ని పంటలకు సరైన మార్కెట్ లేకపోవడం, పెట్టుబడులకు తగిన లాభాలు రాకపోవడం వల్ల రైతులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రత్యేకంగా మునగ, పామాయిల్, పండ్ల తోటలు వంటి లాభదాయక పంటల సాగుపై వ్యవసాయ శాఖ అధికారులు గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలని కోరారు. అలాగే ప్రభుత్వం తరపున సబ్సిడీ పథకాలు, నీటి వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో సాగునీటి సమస్య తీవ్రంగా ఉండటంతో రైతులకు ఉచిత బోరు విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేస్తే వ్యవసాయాభివృద్ధికి దోహదపడుతుందని నాయకులు పేర్కొన్నారు. గిరిజన రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కోరారు.వినతిపత్రాన్ని స్వీకరించిన ఐటీడీఏ పీవో రాహుల్ సమస్యలను పరిశీలించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని, రైతులకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకునేందుకు ప్రయత్నిస్తామని సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు.








# విద్యా వారోత్సవాల ప్రారంభం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ..

- **పాల్గొన్న ఉప సర్పంచ్ గాండ్ల సురేష్,ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దొడ్డి భద్రయ్య..**

**మణుగూరు.మే 11 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం నాడు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాలలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల ప్రారంభం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మరియు జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యా వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గారి దిశా నిర్దేశంలో విద్యాభివృద్ధికి,కళాశాలల్లో మౌళిక సదుపాయాల కల్పనకు విశేష కృషి జరుగుతుందని వారు కొనియాడారు. అనంతరం మణుగూరు జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డును ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలో అత్యాధునికమైన సాంకేతిక విద్యను ,పరిజ్ఞానాన్ని విద్యార్థులకు అందించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే పాయం పనిచేస్తున్నారని పేర్కొంటూ ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులందరూ అత్యున్నత స్థానాలకు ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ దొడ్డి భద్రయ్య,అధ్యాపక బృందం మరియు సమితిసింగారం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్,5 వ వార్డు సభ్యురాలు శ్రీమతి కోలపిన్ని మానస,ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు బాబురావు, సురేష్, క్రిష్ణ,విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కర్లపల్లి విషాదానికి పరామర్శ..

- మృతుల కుటుంబానికి ధైర్యం చెప్పిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు

గోవిందరావుపేట, మే 11 (డి డి 9 వార్త)

కర్లపల్లి గ్రామంలో విషాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన తండ్రీకొడుకులు రసపుత్ రాజు, పవన్ కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పరామర్శించారు. లేగదూడను రక్షించే క్రమంలో బావిలోకి దిగిన తండ్రీకొడుకులు ఊపిరాడక మృతి చెందిన ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపగా, వారి స్వగృహానికి చేరుకున్న లక్ష్మణ్ బాబు కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం మృతుల చిత్రపటాలకు పూల మాలలు అర్పించి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకులమర్రి ప్రదీప్ రావు, మాజీ మండల అధ్యక్షుడు లకావత్ నరసింహ నాయక్, పిన్నింటి మధుసూదన్ రెడ్డి, తాటికొండ శ్రీను, లకావత్ చందులాల్, నామపూర్ణ, ధరావత్ పూర్ణ, బొల్లం ప్రసాద్, సీతారాం నాయక్, మాలోత్ గాంధీ, భూక్య మోహన్ రాథోడ్, సంతోష్, లంకల రమేష్, జల్లెల కొమరయ్యతో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# జనగణనకు లే అవుట్ మ్యాపింగ్ సిద్ధం చేస్తున్నాం

- భద్రాచలం తహసీల్దారు వెంకటేశ్వర్లు

భద్రాచలం, మే 11, డిడి9 వార్త


జనన గణన ప్రక్రియ ప్రారంభించడానికి భద్రాచలం పట్టణాన్ని బ్లాక్లుగా విభజించి ఎన్యూమరేట్ లను, సూపర్వైజర్ లను నియమించి ఇంటింటికి తిరిగి జాబితా తయారుచేసి లేఅవుట్ మ్యాపింగ్ సిద్ధం చేస్తున్నట్లు భద్రాచలం తాసిల్దార్ దనియాల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం భద్రాచలం పట్టణంలోని కాలనీల్లో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు జనగణన ప్రక్రియ ప్రారంభానికి ముందు తీసుకోవలసిన కార్యాచరణపై పలు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టబోయే జనన గణన ప్రక్రియ వేగవంతంగా ప్రక్రియ పూర్తి చేయడానికి భద్రాచలం పట్టణమును 78 బ్లాక్లుగా విభజించి ఒక్కొక్క బ్లాక్ కు ఒక్క ఎన్యుమరేటర్, 13 మంది సూపర్వైజర్లను నియమించడం జరిగిందని అన్నారు. బ్లాకులకు నియమించబడ్డ ఎన్యుమరేటర్లు వారి బ్లాక్ 150 నుంచి 200 కుటుంబాలను ఈరోజు నుంచి ఇంటింటికి తిరిగి గుర్తించి ఈనెల 13 వరకు హౌస్ లిస్టింగ్ తయారుచేసి లేఅవుట్ మ్యాపింగ్ తయారు చేస్తారని అన్నారు. మీరు తయారు చేసిన మ్యాపింగ్ ద్వారా ఈనెల 14వ తేదీ నుండి ఇండ్ల గణన ప్రక్రియ ప్రారంభించి జూన్ 9 నాటికి గణన ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన అన్నారు.

# లంచం ఇస్తేనే ఫైల్ కదలడం పని జరగడం

- డబ్బులు ఉంటే ఎవరిది ఐనా ఎవరి పేరుకైనా రిజిస్ట్రేషన్.
- డాక్యుమెంట్లో లేని రూమ్ స్థలంలో ఉన్నా అధికారులకి కనిపించదు.
- బాధితుడు డబ్బులు ఇవ్వనందుకు అధికారుల వేధింపులు.
- ఇది రామగుండం నగరపాలక అధికారుల తీరు.
- డిడి9వార్త విలేఖరికి వివరించిన బాధితుడు-మాటేటి సతీష్.







రామగుండం మున్సిపల్ అధికారులు 9 వ డివిజన్ విద్యానగర్ లోని మాటేటి సతీష్ అనే వ్యక్తి ఇంటిని అనుకోని ఉన్న కిరాణా షాప్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు వేరొక వ్యక్తి షాప్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం ఇదేంటని అధికారులని అడిగి ఎంక్వయిరీ చేయాలి అని కోరగా రామగుండం నగరపాలక ఆర్ ఐ 70000 RS రూపాయలు లంచం అడగడం ఇవ్వకపోవడం తో తూతు మంత్రంగ మున్సిపల్ ఆర్ ఐ,ఎంక్వయిరీకి వచ్చి ఉన్న రూముని లేనట్టుగ చూసి చూడనట్టు వ్యవహరించడం, ఎంక్వయిరీ నేను తప్ప ఎవరు చేస్తారనే నమ్మకంతో అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తికి సహకరించడం, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లో లేని ఇంకో రూము చూసి కూడా వదిలేసి మాటేటి సతీష్ డాక్యుమెంట్లు కూడా చూడకుండానే ఎన్క్వైరీ చేసి వెళ్లడం విడ్డురంగా ఉంది.గతంలో ఉన్నటువంటి రామగుండం మున్సిపల్ ఆర్ ఐ,ఎంక్వయిరీ చేసి ఇచ్చిన నివేదికని కూడా పట్టించుకోకుండా నోటీసులు పంపడం జరిగింది. గత ఆర్ ఐ, ప్రస్తుత ఆర్ ఐ, ఆర్ ఓ,అసిస్టెంట్ కమిషనర్. అందరి సమక్షంలో నిలదీయండంతో తెల్లవారి ఎంక్వయిరీ కి రావడం కొలతలతో కూడిన ఓనర్ సర్టిఫికెట్ ఇవ్వకుండా తిప్పించుకోవడం మొదలుపెట్టారు.ఇట్టి విషయంపై రామగుండం మున్సిపల్ కమిషనర్ కి వివరిస్తూ కంప్లైంట్ చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ కి ప్రజావాణిలో దరఖాస్తు చేయగా కలెక్టర్ ఆదేశాలు పంపగా రామగుండం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ మరియు ఆర్ ఐ.కి వ్రాస్తూ కాపీని ఇవ్వడం జరిగింది. షాపుకి సంబంధించిన ఎవిడెన్స్ అన్ని సక్రమంగా ఉన్నా ఎన్నిసార్లు దరఖాస్తులు చేసుకున్న నగరపాలక అధికారుల తీరు మారడం లేదని బాధితుడు కన్నీటి పర్యంతం అవడం గమనించాల్సిన విషయం. ఇప్పటికైనా తనకి న్యాయం చేయగలరని అధికారులని వేడుకోవడం కోసమేరుపు.

# కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను తక్షణమే బర్తరఫ్ చేయాలి..

- మణుగూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నాడు జరిగే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయండి..
- బి ఆర్ ఎస్ పార్టీ మణుగూరు మండల అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు.

మణుగూరు.మే 11 (డి డి 9వార్త)

కేంద్ర సహాయ మంత్రి,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ ఒక మైనర్ అమ్మాయిని అత్యాచారం చేస్తే పోక్సో కేసు నమోదు అయినప్పటికీ, అటు కేంద్ర ప్రభుత్వం గానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వం గానీ దీనిపై స్పందించకపోవడం అత్యంత బాధాకరమైన విషయం. నేను బిసి బిడ్డను అని చెప్పుకునే బండి సంజయ్ గారు, మరి అత్యాచారం గావింపబడిన అమ్మాయి కూడా ఒక బిసి బిడ్డనే అన్న సంగతి ఎందుకు మరిచాడు. బాధిత కుటుంబానికి ఏదైనా హాని జరిగితే దానికి పూర్తి బాధ్యత తెలంగాణ ముఖ్యమంత్రి, మరియు రాష్ట్ర డీజీపీ గార్లే వహించాలని బిఆర్ఎస్ పార్టీ తరపున హెచ్చరిస్తున్నామని ఆ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, పినపాక



నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తెలిపారు. అందులో భాగంగా కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ గారిని తక్షణమే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా అధ్యక్షుడి ఆదేశాల మేరకు మంగళవారం నాడు మణుగూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమాలకు యువజన నాయకులు, అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు,TBGKS నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, ఎంపిటిసిలు ,PACS అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సింగరేణి కాలరీస్ కంపెనీ కో ఆపరేటివ్ సొసైటీ ద్వారా హెచ్ పి గ్యాస్ సరఫరా త్వరితగతిన చేపట్టాలి..

మణుగూరు.మే 11 (డి డి 9వార్త)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు సింగరేణి ఏరియాలో ఇతర ఏజెన్సీల ద్వారా సింగరేణి కార్మికులకు అనధికారికంగా హెచ్.పి గ్యాస్ సిలిండర్ ల పంపిణీ వల్ల కార్మికులు అనేక ఇబ్బందులు పడుతుండడమే కాక సింగరేణి కాలరీస్ కంపెనీ కో ఆపరేటివ్ ఏజెన్సీ (సూపర్ బజార్) ప్రాధాన్యత దెబ్బతింటుందని, సింగరేణి సూపర్ బజార్ ద్వారానే కార్మికులకు త్వరితగతిన గ్యాస్ సరఫరా పంపిణీ చేపట్టాలని సింగరేణి కాలరీస్ కంపెనీ కో ఆపరేటివ్ సొసైటీ యం.డి బి.రాజ గోపాల్ (డీజియం పర్సనల్) కు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు చరవాణి ద్వారా సోమవారం రోజున విజ్ఞప్తి చేశారు. ఏరియాలో హెచ్ పి గ్యాస్ పంపిణీ లో సిబ్బంది చేసిన అవకతవకలకు కార్మికులను ఇబ్బంది పెట్టడం సరికాదని ఆయన తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన బాధ్యులపై తగిన చర్యలు చేపట్టి ఏరియాకు గ్యాస్ సరఫరా పంపిణీ పునరుద్ధరణ చేయాలని ఆయన కోరారు. డోర్ డెలివరీ ల పేరిట గోడౌన్ నుంచి గ్యాస్ సిలిండర్ లు తీసుకొని వాటిని సక్రమంగా పంపిణీ చేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరించడం వల్లేకార్మికులకు ఇలాంటి దుస్థితి నెలకొందని ఆయన ఆరోపించారు. ఏప్రియల్ మాసం వరకు గ్యాస్ సిలిండర్ రిజిస్ట్రేషన్ పొందిన వారిలో చాలా మంది కార్మికులు ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా గ్యాస్ సిలిండర్ లు పొందడం జరిగిందని, మేనెలలో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారంత గ్యాస్ సిలిండర్ ల కోసం ఎదురు చూస్తున్నారని ప్రైవేట్ ఏజెన్సీల వల్ల గ్యాస్ సిలిండర్ లు పొందుతున్న వారు అధిక ధరలు వెచ్చించి ఇబ్బందులు పడుతూ గ్యాస్ సిలిండర్ లు పొందవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం చూపి సూపర్ బజార్ ద్వారానే గ్యాస్ సిలిండర్ ల సరఫరా సక్రమంగా జరిపించాలని ఆయన కోరారు . అందుకు యండి రాజగోపాల్ సానుకూలంగా స్పందించారని హిందుస్థాన్ పెట్రోలియం సేల్స్ నిర్వాహకులతో కూడా



చర్చలు జరిపినట్లు గురువారం లోపు మణుగూరు ఏరియాకు హెచ్.పి గ్యాస్ సరఫరా పంపిణీ కొనసాగించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు.




# ప్లాస్టిక్ వద్దు ఆరోగ్యమే ముద్దు మహాదేవపూర్ ప్లేట్ బ్యాంక్‌కు ఆదర్శంగా నిలిచిన మన్విత్ రెడ్డి మొదటి జన్మదిన వేడుక

- **ప్లాస్టిక్‌కు నో – స్టీల్ ప్లేట్లకు యస్: పర్యావరణ స్పృహ చాటిన బీరం కుటుంబం**

**మహాదేవపూర్ మే 11 ( డిడి 9 వార్త )**

ప్లాస్టిక్ రహిత మండలంగా మహాదేవపూర్ ను తీర్చిదిద్దే క్రమంలో మరో ఆదర్శ ఘట్టం ఆవిష్కృతమైంది. సామాజిక స్పృహ కలిగిన బీరం నరేందర్,మానస దంపతులు తమ కుమారుడు మన్విత్ రెడ్డి మొదటి జన్మదిన వేడుకను ప్లాస్టిక్ ప్లేట్లకు పూర్తిగా దూరంగా జరుపుకుని అందరికీ ఆదర్శంగా నిలిచారు.

ఎకోక్లబ్ మహాదేవపూర్ సభ్యులు మడక మధు, బొక్కల ప్రభాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో, అన్నారం సర్పంచ్ నీర్ల ప్రభాకర్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ ప్లేట్ల వాడకం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, పర్యావరణ నష్టాలను వివరించారు. ప్లాస్టిక్‌లో వేడి ఆహారం వడ్డిస్తే మైక్రోప్లాస్టిక్స్, బిస్ఫినాల్, ఫ్తాలేట్స్ లాంటి విష రసాయనాలు ఆహారంలో కలిసి కిడ్నీ, కాలేయం, గుండె, హార్మోన్ల వ్యవస్థను దెబ్బతీస్తాయని, పిల్లల ఎదుగుదలపై తీవ్ర ప్రభావం చూపుతాయని అవగాహన కల్పించారు.

దీంతో స్ఫూర్తి పొందిన బీరం కుటుంబం మహాదేవపూర్ ప్లేట్ బ్యాంక్ నుండి స్టీల్ ప్లేట్లు, గ్లాసులు తీసుకుని వందలాది అతిథులకు విందు ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ వాడకుండా పర్యావరణ హితంగా జన్మదిన వేడుక జరుపుకోవడం పట్ల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమం అనంతరం ప్లేట్లను శుభ్రపరిచి తిరిగి ప్లేట్ బ్యాంకుకు అప్పగించారు.

ఈ కార్యక్రమములో ఎకో క్లబ్ సభ్యులు మడక మధు మాట్లాడుతూ ఒక్క కుటుంబం వేసే చిన్న అడుగు వందల మందికి స్ఫూర్తినిస్తుందన్నారు. మన్విత్ రెడ్డి మొదటి పుట్టినరోజే గ్రామానికి పర్యావరణ పాఠం నేర్పింది అని కొనియాడారు. బంధువులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని బీరం కుటుంబాన్ని అభినందించారు. మహాదేవపూర్ ప్లేట్ బ్యాంక్ విశేషాలు ప్రస్తుతం 600 స్టీల్ ప్లేట్లు, 300 గ్లాసులు అందుబాటులో ఉన్నాయి. మండలంలో ఏ కార్యక్రమం జరిగినా ఉచితంగా తీసుకుని, శుభ్రపరిచి తిరిగి ఇవ్వవచ్చు. మేము ప్రకృతిని ప్రేమిస్తాం ప్లాస్టిక్‌ను వద్దంటాం అనే నినాదంతో ఈ బ్యాంకు నడుస్తోంది.

ప్లాస్టిక్ వద్దు - ఆరోగ్యమే ముద్దు అని నిరూపించిన మన్విత్ రెడ్డి కుటుంబానికి, సహకరించిన అన్నారం సర్పంచ్ కు , చొరవ చూపిన ఎకో క్లబ్ సభ్యులకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కారోబారు వేమునూరు రవీందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సెస్సీ టాపర్స్ కు సన్మానం

**మహాదేవపూర్ మే 11 ( డిడి 9 వార్త )**

తెలంగాణా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలలో భాగంగా మహాదేవపూర్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో 500 లకు పైగా మార్కులు సాధించిన పలువురు విద్యార్థులను, వారి తల్లి తండ్రులను సోమవారం నాడు సన్మానించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన రాజశేఖర్ 546 (మండల ద్వితీయ స్థానం)

కౌశిక్ 539, శివనవదీప్ 534, అర్షిత 526, శ్రావణి 520, అశ్విత 517,నందిని 515,

శృతి 503 ల తల్లిదండ్రులను గ్రామ సర్పంచ్ హసీనా బానో, ఉప సర్పంచ్ శ్రీజ లు శాలువాలతో ఘనంగా సన్మానం చేసి విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయుల కృషిని మెచ్చుకున్నారు. ప్రధానోపాధ్యాయుడు అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో మొదటి మూడు స్థానాలలో నిలిచిన విద్యార్థులకు సర్పంచ్ నగదు బహుమతి ప్రకటించారు. పట్టుదలతో చదివితే అత్యుత్తమ ఫలితాలు వస్తాయని ఉపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, రాజయ్య,దేవేందర్ రెడ్డి, లచ్చయ్య, అనిల్ కుమార్, కవిత, కోటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# విద్యతోనే సమాజ అభివృద్ధికి పునాది

- **విద్యార్థుల భవిష్యత్తుకు వెలుగులు నింపుతున్న ఎల్ఈడి దీపాలు**
- **ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆధునిక సౌకర్యాల ప్రారంభం**

**బోనకల్,మే11,(డీడీ9 వార్త):**

బోనకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల చదువులకు మరింత అనుకూల వాతావరణం కల్పించే దిశగా నాలుగు ఎల్ఈడి లైట్లను సోమవారం ప్రారంభించారు. కళాశాలకు మంజూరైన ఈ ఎల్ఈడి లైట్లను కళాశాల ప్రిన్సిపాల్‌తో కలిసి బోనకల్ ఉపసర్పంచ్ బానోతు కొండ, 11వ వార్డు సభ్యుడు ఉప్పర శ్రీను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో సౌకర్యాలు పెరిగితే గ్రామీణ విద్యార్థులు మరింత ఉత్సాహంతో చదువులో రాణించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కళాశాల ప్రాంగణంలో సరైన వెలుతురు ఏర్పాటుతో విద్యార్థులు సాయంత్రం వేళల్లో కూడా సౌకర్యవంతంగా చదువుకునే అవకాశం లభిస్తుందని చెప్పారు.విద్య అనేది సమాజ అభివృద్ధికి పునాది అని, ప్రభుత్వ కళాశాలల అభివృద్ధి ద్వారా పేద మరియు మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తు మరింత బలోపేతం అవుతుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు మరిదు శేషు, షేక్ మీరా సాహెబ్, జరుపుల శివకృష్ణ, పాల్గొన్నారు.



# కరెంటు సరఫరాలో తలెత్తిన సమస్య వలన రెండు రోజులుగా నిలిచిపోయిన నీటి సరఫరా..

- **తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న కాలనీ వాసులు..**

**మణుగూరు. మే 11 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని కూనవరం గ్రామపంచాయతీ పరిధిలోని PV కాలనీలో పవర్ ప్రాబ్లం వలన రెండు రోజులుగా

మంచినీటి సరఫరా నిలిచిపోయింది. తీవ్ర నీటి ఎద్దడి వలన

కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు.

సమస్య ఉధృతి దృష్ట్యా

తాత్కాలికంగా గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకర్ ద్వారా కాలనీకి మంచినీటి సరఫరా చేయాలని

ఏఐటీయూసీ, CPI పార్టీ ఆధ్వర్యంలో కూనవరం గ్రామ పంచాయతీ సెక్రటరీ ప్రసాద్ రెడ్డి కి వినతి పత్రం అందజేయడం జరిగింది.

సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న పంచాయతీ సెక్రటరీ

ఈరోజు సాయంత్రం వాటర్ ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేయుటకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

పంచాయతీ సెక్రటరీని కలిసిన వారిలో ఏఐటీయూసీ బ్రాంచ్

ఆఫీస్ బేరర్స్ ఆవుల నాగరాజు, ఆధర్ల సురేందర్,

CPI వార్డ్ మెంబర్స్ M. లోకేష్,

పద్మ, CPI నాయకులు పాయం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రేపు డిగ్రీ కళాశాలలో పాలిసెట్ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

- **కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జాన్‌మిల్టన్**

**భద్రాచలం, మే 11 డిడి 9 వార్త**

భద్రాచలంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో పాలిసెట్ 2028 నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జాన్‌మిల్టన్ తెలిపారు.

కళాశాలలోని రెండు సెంటర్లలో 746 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. ఈ కేంద్రాలకు ఒక గంట ముందుగానే అభ్యర్థులు చేరుకోవాల్సిందిగా సూచించారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 నిమిషాల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సెంటర్ లోకి అనుమతి ఇస్తామని, పరీక్ష సమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైన సెంటర్ లోనికి అనుమతి ఉండదని స్పష్టం చేశారు. హాల్ టికెట్ పై ఫోటోలు స్పష్టంగా లేని అభ్యర్థులు తమ వెంట పాస్ ఫోటో, ఆధార్ కార్డును తెచ్చుకోవాలని, వారి వివరాలను ముందుగానే నమోదు చేసుకొని తమ ఫోటోలను ధ్రువీకరించుకోవాలని ఆయన తెలిపారు.







## మణుగూరులో కనువిందు చేస్తున్న మే పుష్పం...!

- **ఆసక్తిగా తిలకించి ఆనందం వ్యక్తం చేస్తున్న స్థానికులు.**

**మణుగూరు.మే 11 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా,మణుగూరు పట్టణంలోని ఎక్సలెంట్ విద్యా సంస్థల అధినేత యూసఫ్ షరీఫ్ నివాస ఆవరణలో మరియు కూనవరం గ్రామ పంచాయతీ 3 వ వార్డు సభ్యులు మీడిదొడ్ల లోకేష్ ఇంటి ఆవరణలో వికసించిన మే పుష్పాలు స్థానికులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఎండ తీవ్రత అధికంగా ఉన్న ఈ కాలంలో ప్రత్యేకంగా పూసే ఈ పుష్పాలు ప్రకృతి అందాలను వెదజల్లుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి.

వర్షాకాలం ప్రారంభానికి సూచికగా భావించే ఈ మే ఫ్లవర్ ప్రతి ఏడాది ఈ సీజన్‌లో మాత్రమే కనిపించడం విశేషం. తక్కువ కాలం మాత్రమే వికసించే ఈ పుష్పం తన ప్రత్యేక రంగులతో ఆవరణను మరింత అందంగా మార్చింది. ప్రకృతి ప్రేమికులు, స్థానికులు ఈ అరుదైన అందాన్ని ఆస్వాదిస్తున్నారు.




## భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా 'విద్యా వారోత్సవాలు'

- **బ్రోచర్‌ను ఆవిష్కరించిన ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్**

**భద్రాచలం మే 11**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం నందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా విద్యా వారోత్సవాలను ప్రారంభించడం జరిగినదనీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్ అన్నారు.

సోమవారం నాడు కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన వారం రోజుల్లో జరిగే కార్యక్రమాలకు సంబంధించిన ప్రత్యేకంగా రూపొందించిన బ్రోచర్ ఆవిష్కరించారు. అందులో మొదటిరోజు లైబ్రరీ లైబ్రరీ ఉన్నతీకరణ, AEDP కోర్సుల ఎంపిక ప్రక్రియ మరియు వివిధ పోటీ పరీక్షల పై కోచింగ్ కార్యక్రమాలను ప్రారంభించడం జరిగినదనీ ఆయన అన్నారు.

అనంతరం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై మాట్లాడుతూ విద్యా వ్యవస్థ పై ప్రభుత్వం తీసుకున్న శ్రద్ధను వివరించారు. ఇది విద్యార్థులకు విద్యాసంస్థలకు ఒక అద్భుత అవకాశం అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపక బృందం మరియు నాన్ టీచింగ్ బృందం తదితరులు పాల్గొన్నారు.



## మణుగూరు రోడ్ల పరిస్థితి అధ్వానం, రోడ్ల పనులను తక్షణమే పూర్తి చేయాలి..

- **కలెక్టర్ సార్ వెంటనే చర్యలు తీసుకోవాలి..**
- **గ్రీవెన్స్ డే లో జాయింట్ కలెక్టర్ కీ ఫిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త కర్నె రవి.**





**మణుగూరు.మే 11 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా,మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని చేపల మార్కెట్ రోడ్డు మరియు సమితిసింగారం కూనవరం రోడ్డు పనుల జాప్యంపై జిల్లా కలెక్టర్ గారికి సామాజిక కార్యకర్త కర్ణే రవి సోమవారం జరిగిన ప్రజావాణి లో ఫిర్యాదు చేసారు.మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని చాపల మార్కెట్ రోడ్డు, సమితిసింగారం నుండి కూనవరం వెళ్లే ప్రధాన రహదారి పనులు మధ్యలోనే నిలిచిపోవడం వల్ల స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఫిర్యాదు లో తెలిపారు.

ఈ సందర్భంగా కర్ణే రవి మాట్లాడుతూ..

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని చాపల మార్కెట్ రోడ్డు ఒక వైపు రోడ్డు వేసి సుమారు ఆరు నెలల అవుతోందని, మరోవైపు రోడ్డు వేయకపోవడంతో ప్రజల ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అదే విధంగా "సమితిసింగారం కూనవరం రోడ్డు పనులు సగం వేసి నెలల తరబడి గాలికి వదిలేశారని, దీనివల్ల ఈ రోడ్డు ప్రస్తుతం ఒక మృత్యుపాశంలా మారిందని ఆరోపించారు. ఎగుడుదిగుడుగా ఉన్న రోడ్డుపై ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారని, అసంపూర్తిగా ఉన్న రోడ్డు వల్ల భారీగా దుమ్ము లేస్తూ స్థానికులు శ్వాసకోస వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

అధికారులు, కాంట్రాక్టర్ల మధ్య సమన్వయ లోపం, నిర్లక్ష్యం వల్లే ఈ పనులు ఆగిపోయాయని ఆయన ఆరోపించారు. తక్షణమే ఈ సమస్యపై స్పందించి

బాధ్యులైన కాంట్రాక్టర్ మరియు R&B అధికారులపై చర్యలు తీసుకోవాలని,

నిలిచిపోయిన పనులను 15 రోజుల్లోపు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని,

విచారణ జరిపి సదరు కాంట్రాక్టరును బ్లాక్ లిస్టులో పెట్టాలని కలెక్టర్ గారిని కోరారు.ఒకవేళ అధికారులు స్పందించి పనులు ప్రారంభించకపోతే, మణుగూరు ప్రాంత ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున శాంతియుత నిరసన కార్యక్రమాలు చేపడతామని కర్ణే రవి హెచ్చరించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అధికారులు సంక్షేమ పథకాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

- **భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్**



**భద్రాచలం , మే 11 , డిడి9 వార్త**

ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు గిరిజనులకు అందే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ అధికారులను ఆదేశించారు. భద్రాచలంలో సోమవారం నాడు ఐ టి డి ఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో యూనిట్ ఆఫీసర్ల సమక్షంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన గిరిజనుల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఐటీడీ పీవో బి.రాహుల్ మాట్లాడుతూ గిరిజన దర్బార్ లో స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి మాత్రమే గిరిజనులు దరఖాస్తులు చేసుకోవాలని, దరఖాస్తులు చేసే అర్జీ దారులు వారికి సంబంధించిన పూర్తి డాటా జిరాక్స్ ప్రతులు దరఖాస్తుతో జత చేసి సమర్పించాలన్నారు. మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాల నుంచి వచ్చిన గిరిజనులు ఎండ తీవ్రత పట్ల జాగ్రత్తగ ఉండాలని కోరారు. దర్బార్‌లో పోడుపట్టాలలో పేర్లు మార్పు కొరకు, వ్యక్తిగత సమస్యలు, ట్రైకర్ రుణాలు, పట్టా భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, ఇందిరా గిరిజల వికాసము పథకము ద్వారా బోర్లు వేయించుట కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాలు ఇప్పించుట కొరకు, నూతనంగా ఇసుక, మత్స్య య సొసైటీలు ఏర్పాటు కొరకు, మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుట కొరకు మరియు కిరాణా షాపులు, ఏఎన్ఎం పోస్టుల కొరకు, గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో గిరిజనులు సమర్పించిన దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా ప్రత్యేకమైన రిజిస్టర్లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజనులకు విడతల వారీగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, ఎస్ డి సి ఆనంద్ కుమార్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్ పాల్గొన్నారు






## ఎండతగలకుండా భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు

**ఏటూరునాగారం క్రైం,మే 11, (డీడీ9 వార్త)**

మేడారంలో ఎండ తీవ్రత అధికంగా ఉన్నప్పటికీ భక్తుల రద్దీ మాత్రం ఏమాత్రం తగ్గడం లేదు. దేవతలకు మొక్కులు సమర్పించేందుకు వేలాది మంది భక్తులు ఎండను లెక్కచేయకుండా తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవాదాయ శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది.

దేవాదాయ శాఖ ఈవో వీరస్వామి ఆధ్వర్యంలో ప్రధాన గేటు నుంచి గద్దెల వరకు భక్తుల కాళ్లు కాలకుండా నేలపై టార్పాలిన్లు పరచించారు. గద్దెల చుట్టూ ఉన్న శాబాతు రాళ్లపై కూడా టార్పెట్లు వేయడంతో భక్తులు ప్రదక్షిణలు చేసే సమయంలో ఎండ వేడి నుంచి ఉపశమనం పొందుతున్నారు.

అలాగే భక్తులు ఎండకు గురికాకుండా గద్దెల ఆవరణలో చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. దీంతో చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు సైతం చల్లటి నీడలో దేవతల దర్శనం చేసుకుంటూ మొక్కులు సమర్పిస్తున్నారు. దాహంతో ఇబ్బందులు పడకుండా తాగునీటి సౌకర్యాన్ని కూడా అందుబాటులో ఉంచారు. భక్తులు నీరు తాగుతూ దాహం తీర్చుకుంటున్నారు. మొత్తానికి దేవాదాయ శాఖ అధికారులు, సిబ్బంది చేపట్టిన ఏర్పాట్లు, సేవలు అభినందనీయంగా ఉన్నాయని భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.





# పోలీసుల ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

- **యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించడమే లక్ష్యం: డీఎస్పీ రవీందర్**

**గోవిందరావుపేట, మే 11( డి డి 9 వార్త)**

ములుగు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గోవిందరావుపేట మండలంలోని పస్రా పోలీస్ స్టేషన్ పరిధిలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం, క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవర్చడం లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు డీఎస్పీ రవీందర్ తెలిపారు. ఈ నెల 6, 7, 8 తేదీల్లో జట్ల నమోదు ప్రక్రియ పూర్తి కాగా, సోమవారం టోర్నమెంట్‌కు శ్రీకారం చుట్టారు. పోటీలు 12, 13 తేదీల్లో కొనసాగనున్నాయి. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకేన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, పస్రా సీఐ దయాకర్ పర్యవేక్షణలో ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు.

ఈ సందర్భంగా డీఎస్పీ రవీందర్ మాట్లాడుతూ యువత తమ ప్రతిభను చాటుకునేందుకు క్రీడలు ఉత్తమ వేదిక అని అన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావన, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల వైపు మక్కువ చూపాలని సూచించారు.

ఎండల తీవ్రత దృష్ట్యా క్రీడాకారులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, తాగునీరు సమృద్ధిగా తీసుకోవాలని సూచించారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన మొదటి రెండు జట్లకు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించనున్నట్లు వెల్లడించారు. పోలీస్ శాఖ మరియు ప్రజల మధ్య సత్సంబంధాలు బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐ దయాకర్, ఎస్సై తాజుద్దీన్, గ్రామ సర్పంచ్ జోగ నాయక్, కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు వెంకటకృష్ణ, కార్మిక శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఎంఈవో జి.దివాకర్, ఉపసర్పంచ్ శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది, క్రీడాకారులు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వర్షా కాలానికి ముందస్తు చర్యలు చేపట్టాలి

- **జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి**
- **నీటి నిల్వ సమస్యలపై అధికారులతో సమీక్ష సమావేశం**
- **ప్రజలు ఇబ్బందులు పడకుండా శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచన**




**రాజేంద్రనగర్ మే 11 డిడి 9 వార్త**

రాబోయే వర్షాకాలంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో జీహెచ్ఎంసీ, హైడ్రా,ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలు,తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా హైడ్రా గుర్తించిన నీరు నిలిచే 30 కీలక ప్రాంతాలపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. వర్షపు నీరు నిలిచే ప్రాంతాల్లో ఇప్పటి నుంచే అవసరమైన పనులు చేపట్టి సమస్యలు రాకుండా చూడాలని సూచించారు. ఇందుకోసం హైడ్రా, జీహెచ్ఎంసీ,ఇంజనీరింగ్ విభాగాల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని తెలిపారు. రాజేంద్రనగర్,అత్తాపూర్ సర్కిళ్లలో 15 ప్రాంతాల్లో నీటి నిల్వ సమస్యలు ఉన్నాయని, మిగతా సర్కిళ్లలో మరో 15 సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. సమావేశంలో హైడ్రా రాజేంద్రనగర్ జోనల్ ఇంచార్జ్ మహేష్,జీహెచ్ఎంసీ జోన్ ఇంచార్జ్ ఎస్ఈ నరేందర్ గౌడ్,ఈఈ వెంకట శేషయ్యతో పాటు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి డబ్బుల కోసం యువకుడు దారుణ హత్య

- **సీసీటీవీ,సాంకేతిక ఆధారాలతో నిందితుల గుర్తింపు**
- **ఎనిమిది మంది నిందితుల అరెస్ట్**
- **ఒక్క రోజులో కేసు ఛేదించిన అత్తాపూర్ పోలీసులు,టాస్క్‌ఫోర్స్**



**రాజేంద్రనగర్,మే 11 డిడి 9 వార్త**

అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన మహమ్మద్ హుస్సేన్ అలియాస్ వసీం హత్య కేసును అత్తాపూర్ పోలీసులు,రాజేంద్రనగర్ టాస్క్‌ఫోర్స్ బృందం సంయుక్తంగా ఛేదించారు.ఈ కేసులో మొత్తం 10 మంది నిందితులను గుర్తించగా, వారిలో ఎనిమిది మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. లంగర్ హౌస్ మెహదీ కాలనీకి చెందిన మహమ్మద్ హుస్సేన్ (24)ఏసీ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు.ఈ నెల 9వ తేదీ రాత్రి పిల్లర్ నంబర్ 223 సమీపంలోని ఖుషీ ఫంక్షన్ హాల్ వద్ద నిందితులు అతనిపై దాడి చేశారు. తీవ్ర గాయాలపాలైన హుస్సేన్‌ను పోలీసులు 108 అంబులెన్స్ ద్వారా ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మే 10 తెల్లవారు జామున మృతి చెందాడు.

**గంజాయి సరఫరా వివాదంతో ఘర్షణ**

ప్రాథమిక దర్యాప్తులో తేలిన వివరాల ప్రకారం.మృతుడు, నిందితుల మధ్య గంజాయి సరఫరా వ్యవహారంలో వివాదం నెలకొంది.గంజాయి కొనుగోలుకు నిందితుడు అడ్వాన్స్‌గా రూ.700 చెల్లించగా,హుస్సేన్ సరఫరా చేయకపోవడంతో పాటు డబ్బులు కూడా తిరిగి ఇవ్వలేదు.దీంతో ఇరు వర్గాల మధ్య విభేదాలు తలెత్తినట్లు పోలీసులు తెలిపారు.ఈ క్రమంలో మే 9 రాత్రి నిందితులు హుస్సేన్‌ను అడ్డగించి దాడి చేశారు. అనంతరం మరో ప్రాంతానికి తీసుకెళ్లి మళ్లీ తీవ్రంగా కొట్టారు.గాయపడిన అతడిని ఏజీ కాలేజ్ మెయిన్ గేట్ సమీపంలో పడేసి నిందితులు పరారైనట్లు దర్యాప్తులో వెల్లడైంది.

**సీసీటీవీ ఫుటేజ్‌తో నిందితుల అరెస్ట్**

సీసీటీవీ దృశ్యాలు,సాంకేతిక ఆధారాల సహాయంతో పోలీసులు నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో కొంగళ్ల ప్రశాంత్,మిట్ట జగదీష్,రామ్ రోషన్ యాదవ్,గరుడ తరుణ్ కుమార్,ఆరుకల నిఖిల్,గుల్గులోత్ రాజ్ కుమార్,కపులూరి వెంగల్ రావు అలియాస్ వెంగ, మంకాల ప్రశాంత్ అలియాస్ సోను ఉన్నారు.మరో ఇద్దరు నిందితుల కోసం గాలింపు కొనసాగుతోంది.

**వాహనాలు, సెల్‌ఫోన్లు స్వాధీనం**

నేరానికి ఉపయోగించిన ఒక ఈకో ఈవీ వాహనం, యాక్టివా స్కూటీ,ప్యాషన్ మోటార్ సైకిల్‌తో పాటు నిందితుల సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

రాజేంద్రనగర్ జోన్ అడిషనల్ డీసీపీ,ఏసీపీ పర్యవేక్షణలో అత్తాపూర్ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ బృందం కేవలం ఒక్క రోజులోనే కేసును ఛేదించినందుకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ అభినందనలు తెలిపారు.

# బండి భగీరథ్ కేసులో ప్రభుత్వం మౌనం వీడాలి

- **బీఆర్ఎస్ నేత వెంకటేష్**
- **పోక్సో కేసులో తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్**
- **మహిళల భద్రతపై ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకోవాలి**



**రాజేంద్రనగర్ మే 11 డిడి 9 వార్త**

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ డిమాండ్ చేశారు.మైనర్ బాలికకు మద్యం త్రాగించి అత్యాచారానికి పాల్పడ్డారనే ఆరోపణలు వెలువడటం అత్యంత తీవ్రమైన విషయమని ఆయన పేర్కొన్నారు.ఇలాంటి కేసుల్లో రాజకీయ ఒత్తిళ్లకు తావు లేకుండా చట్టం తన విధిని నిర్వర్తించాలని అన్నారు.

బాధితురాలికి పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వెంకటేష్ కోరారు.పోక్సో వంటి సున్నితమైన కేసుల్లో ఆలస్యం చేయడం సమాజానికి తప్పు సంకేతాలు పంపినట్టేనని ఆయన అభిప్రాయపడ్డారు. నిందితుడు ఎవరైనా సరే చట్టం ముందు అందరూ సమానమేనని ప్రభుత్వం నిరూపించాలి.ఈ కేసులో నిజాలు వెలుగులోకి తీసుకువచ్చి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వెంకటేష్ అన్నారు.మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడకూడదని, బాధితులకు న్యాయం జరిగేలా వేగంగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# రోడ్డు ప్రమాదంలో అటవీశాఖ ఔట్సోర్సింగ్ ఉద్యోగి మృతి..

**మే 11 డిడి9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలం అటవీ శాఖకు చెందిన ఇద్దరు సిబ్బంది రోడ్డు ప్రమాదానికి గురైన ఘటన విషాదాన్ని మిగిల్చింది. ఫారెస్ట్ శాఖలో బేస్ క్యాంప్ సిబ్బంది గా విధులు నిర్వహిస్తున్న కల్లూరి లక్ష్మయ్య మరియు సెక్షన్ ఆఫీసర్గా పని చేస్తున్న గుగులోతు దేవయ్య ఆదివారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో విధుల నిమిత్తం మరి కాలవైపు వెళ్లి తిరిగి వెంకటాపురం వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మార్గ మధ్యలో రోడ్డుపై చెట్టు విరిగి పడిపోవడంతో దానిని తప్పించబోయిన సమయంలో బైక్ అదుపుతప్పి కింద పడింది. ఈ ప్రమాదంలో ఇద్దరికీ గాయాలవ్వగా వెంటనే వారిని వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అనంతరం మెరుగైన చికిత్స కోసం భద్రాచలం తీసుకు వెళ్తుండగా మార్గమధ్యలో కల్లూరి లక్ష్మయ్య మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు వెంకటాపురం ఎస్.ఐ వెల్లడించారు. లక్ష్మయ్య మృతితో వెంకటాపురం మండల కేంద్రంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# కంచనపల్లిలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**జనగామ మే 11(డిడి 9వార్త ) బ్యూరో**

రఘునాథ్ పల్లి మండలంలో కంచనపల్లి గ్రామ పంచాయతీ

వేసవి ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో గ్రామ ప్రజలు, ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు కంచనపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ కేంద్రంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రంలో చల్లని త్రాగునీరును అందుబాటులో ఉంచి ప్రజలకు సేవలు అందిస్తున్నారు.గ్రామంలో ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కువగా నీరు త్రాగాలని గ్రామ పంచాయతీ ప్రతినిధులు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొంగలా అబ్రహాం ఉపసర్పంచ్ మేకల జంపయ్య వార్డ్ సభ్యులు మరియు గ్రామ కార్యదర్శి గొరిగే సంపత్ కుమార్ గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు, యువకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు..



# వైద్యో నారాయణకి నిలువెత్తు నిదర్శనం



- పేదల పాలిట ప్రాణదాత
- పేదలకు అండగా డాక్టర్ రంజిత్ కుమార్
- కాటాపురం పీహెచ్‌సీలో మెరుగైన వైద్యం
- రోజుకు 300 మందికి పైగా వైద్యసేవలు
- ములుగు ఆసుపత్రిలో గర్భిణికి అత్యవసర ఆపరేషన్
- లైట్లు లేకపోయినా ఏర్పాట్లు చేసి ప్రాణాలు కాపాడిన వైద్యులు
- "తల్లి బిడ్డ క్షేమం"దేవుడిలా వచ్చి కాపాడారు" అంటు ప్రశంసలు

**ఏటూర్ నాగారం క్రైమ్,మే 11,(డిడి9 వార్త)**

ఈ కాలంలో వైద్యం వ్యాపారంగా మారిపోయిందనే విమర్శలు తరచూ వినిపిస్తున్న వేళ... ఇంకా మానవత్వంతో, సేవాభావంతో పనిచేసే వైద్యులు ఉన్నారనే విషయాన్ని ములుగు జిల్లా మరోసారి నిరూపించింది. పేదల బాధను తమ బాధగా భావిస్తూ,ప్రాణాలను కాపాడటానికే వైద్య వృత్తి అన్న నమ్మకంతో సేవలందిస్తున్న కాటాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రంజిత్ కుమార్ నిజంగా "వైద్యో నారాయణో హరి" అన్న మాటకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు.

గ్రామీణ ప్రాంతాల్లో సాధారణ జ్వరానికి కూడా ప్రజలు వేల రూపాయలు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉంది. అలాంటి సమయంలో కాటాపురం పీహెచ్‌సీలో మాత్రం పేదలకు అందు బాటులో మెరుగైన వైద్యం అందుతోంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు అలుపెరగకుండా వందలాది మంది రోగులను ఓపికగా పరిశీలిస్తూ, సరైన చికిత్స అందిస్తూ ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు డాక్టర్ రంజిత్ కుమార్.

కేవలం మందులు ఇవ్వడమే కాదు... అవసరమైతే రోగి పరిస్థితిని అర్థం చేసుకుని వ్యక్తిగతంగా శ్రద్ధ తీసుకోవడం ఆయన ప్రత్యేకత. ఇటీవల ఓ పేద గర్భిణి పరిస్థితి విషమించగా, సరైన సౌకర్యాలు లేవన్న కారణంతో ఇతర ఆసుపత్రికి పంపాలని సూచించిన సందర్భంలో కూడా ఆయన వెనుకడుగు వేయలేదు. వెంటనే అవసరమైన ఏర్పాట్లు చేయించి, ఇతర వైద్యుల సహకారంతో ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించి తల్లి, బిడ్డ ప్రాణాలను కాపాడారు.

"డబ్బు ఉంటేనే వైద్యం" అనే భావన పెరుగుతున్న ఈ రోజుల్లో... "మానవత్వమే నిజమైన వైద్యం" అని తన సేవల ద్వారా చాటిచెప్పుతున్నారు ఈ వైద్యాధికారి. అందుకే చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆయనను సాధారణ డాక్టర్‌గా కాకుండా దేవుడిలా భావిస్తున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే ఇలాంటి సేవాభావం కలిగిన వైద్యులు మరింత అవసరం. కష్టాల్లో ఉన్న పేదలకు అండగా నిలుస్తూ, ప్రాణాలకు భరోసా ఇస్తున్న డాక్టర్ రంజిత్ కుమార్ వంటి వైద్యులు సమాజానికి నిజమైన ఆదర్శం.







# మణికొండలో ప్రజా సమస్యలపై కమిషనర్ శ్రీజన పర్యటన

- డ్రైనేజ్,ట్రాఫిక్,వీధి దీపాలు, పారిశుధ్య సమస్యలపై స్థానికుల వినతులు
- జూన్ 1 నుంచి డ్రైనేజ్ నిర్వహణ జలమండలికి అప్పగింత
- కమిషనర్ శ్రీజన

**రాజేంద్రనగర్ మే 11 డిడి 9 వార్త**

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజన సోమవారం మణికొండ వార్డు 127 పరిధిలోని అబ్దుల్ కలాం పార్క్‌ను సందర్శించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వీధి దీపాలు,పారిశుధ్యం,డ్రైనేజీ, రహదారి సమస్యల పరిష్కారానికి సంబంధించి అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా పంచవటి కాలనీ అధ్యక్షుడు,ది సిటిజన్స్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షుడు సీతారాం ధూలిపాళ పలు కీలక సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. రోడ్డు నెం.10 వద్ద చెక్‌డ్యామ్ నిర్మించి బుల్కాపూర్ నాలాను పునరుద్ధరించి నీటిని షేక్‌పేట్ నాలాకు మళ్లించడం ద్వారా పందేన్ వాగుపై ఒత్తిడి తగ్గించాలన్నారు. అలాగే భారీ వర్షాలను తట్టుకునే సమగ్ర అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. మర్రిచెట్టు రోడ్డులో తొలగించిన బస్ షెల్టర్లను తిరిగి ఏర్పాటు చేయాలని,ట్రైల్స్ విల్లాస్ ఎదురుగా బాక్స్ డ్రెయిన్ కమ్ రోడ్డు నిర్మాణంతో పాటు రోడ్డు నెం.10 బ్రిడ్జ్ కనెక్టివిటీ కల్పిస్తే ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని తెలిపారు.అదేవిధంగా గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం వార్డు 127 మణికొండ ఉత్తర, తూర్పు సరిహద్దులను ఖరారు చేయాలని కోరారు.

వెంకటేశ్వర కాలనీ,ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యుడు ఉపేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ.కాలనీలో లైబ్రరీ ఏర్పాటు,వీధి దీపాల సదుపాయం,మొక్కల పెంపకం,ప్లాట్ నెం.200 నుంచి 205 వరకు సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.అలాగే గోల్డెన్ టెంపుల్ నుంచి తారామతి బారాదరి వరకు ఉన్న ఆక్రమణలను తొలగించాలని కోరారు.ప్రజాప్రతినిధులు, కాలనీ వాసుల సూచనలను కమిషనర్ శ్రీజన శ్రద్ధగా విని సమస్యల పరిష్కారానికి దశలవారీగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జూన్ 1 నుంచి డ్రైనేజి నిర్వహణ బాధ్యతలను జలమండలికి అప్పగించే ప్రక్రియ కొనసాగుతోందని ఈ సందర్భంగా వెల్లడించారు.







# వారాంతపు సంతల్లో 'సొసైటీ టాక్స్' దందా

- వీధి వ్యాపారుల నుంచి బలవంతపు వసూళ్లు చేస్తున్న వైనం
- డబ్బులు ఇవ్వకపోతే వ్యాపారం చేయనివ్వం" అంటూ బెదిరింపులు
- జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు స్ట్రీట్ వెండర్ల ఫిర్యాదు

**రాజేంద్రనగర్ మే 11 డిడి 9 వార్త**

రాజేంద్రనగర్ జీహెచ్‌ఎంసీ జోన్ పరిధిలో వారాంతపు సంతలు ,కాలనీల్లో తిరుగుతూ జీవనం సాగిస్తున్న వీధి వ్యాపారులపై స్థానిక వెల్ఫేర్ సొసైటీల పేరుతో అక్రమ వసూళ్లు జరుగుతున్నాయంటూ తీవ్ర ఆరోపణలు వెలువడ్డాయి. "డెవలప్‌మెంట్ ఛార్జీలు", "నిర్వహణ ఖర్చులు" పేర్లతో ఒక్కో వ్యాపారి వద్ద నుంచి వారానికి రూ.30 నుంచి రూ.100 వరకు బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నారని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ మేరకు కామన్ ప్లాట్‌ఫామ్ (ఎన్‌జీవో)ప్రతినిధి క్రాంతి వర్మ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు అందజేశారు. రాజేంద్రనగర్,బుద్వేల్, అత్తాపూర్,ఉప్పరపల్లి, శివరాంపల్లి,గగన్‌పహాడ్, భవానీకాలనీ,గ్రీన్ హిల్స్, జనప్రియ,చింతల్‌బస్తీ, కిస్మత్‌పూర్,బండ్లగూడ తదితర ప్రాంతాల్లో వారాంతపు సంతల పేరుతో ఈ దందా కొనసాగుతోందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

**టెండర్ వేసుకున్నాం, డబ్బులు తప్పనిసరి**

స్థానిక వెల్ఫేర్ కమిటీ సభ్యులమని చెప్పుకుంటున్న కొందరు వ్యక్తులు "సంత నిర్వహణ టెండర్ తీసుకున్నాం,డబ్బులు ఇవ్వకపోతే ఇక్కడ వ్యాపారం చేయనివ్వం"అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని వ్యాపారులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో జీవనం సాగిస్తున్న తమపై ఈ వసూళ్లు మరింత భారంగా మారాయని తెలిపారు.

**స్ట్రీట్ వెండర్స్ యాక్ట్ ఉల్లంఘన?**

స్ట్రీట్ వెండర్స్ యాక్ట్2014 ప్రకారం ప్రభుత్వ రోడ్లపై వ్యాపారం చేసే వీధి వ్యాపారుల నుంచి ఫీజులు వసూలు చేసే అధికారం కేవలం జీహెచ్‌ఎంసీకి మాత్రమే ఉందని,ప్రైవేట్ వ్యక్తులు లేదా సొసైటీలు ఇలా వసూళ్లు చేయడం చట్టవిరుద్ధమని వ్యాపారులు పేర్కొన్నారు.తమ వద్ద జీహెచ్‌ఎంసీ వెండింగ్ ఐడీ కార్డులు ఉన్నాయని, ప్రభుత్వ పథకాల కింద బ్యాంకుల ద్వారా రుణాలు కూడా పొందినట్లు తెలిపారు. కరోనా,ధరల పెరుగుదలతోనే కుదేలైన వ్యాపారులు కరోనా లాక్‌డౌన్‌లతో ఇప్పటికే తీవ్ర నష్టాలు ఎదుర్కొన్న వీధి వ్యాపారులు అప్పుల ఊబిలో కూరుకుపోయారని, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం తర్వాత పెరిగిన ఇంధన ధరలతో రవాణా ఖర్చులు మరింత పెరిగి వ్యాపారం కష్టసాధ్యమైందని వాపోయారు.కూరగాయలు, పండ్లు,నిత్యావసర వస్తువులు తక్కువ ధరలకు ప్రజల ఇంటి వద్దకే అందిస్తున్న తమలాంటి పేద వ్యాపారులపై అక్రమ వసూళ్లు చేస్తున్నారని కనీసం మానవత్వం లేనిదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ జరిపి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,వీధి వ్యాపారులకు రక్షణ కల్పించాలని వ్యాపారులు జీహెచ్‌ఎంసీ అధికారులను కోరుతున్నారు.

# మంగళవారాన మహా పర్వదినం.. నేడు హనుమాన్ జయంతి

**గోవిందరావుపేట, మే 11 (డిడి 9 వార్త)**

మే 12న (నేడు)హనుమాన్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఆంజనేయ స్వామి ఆలయాలు భక్తులతో కళకళలాడుతున్నాయి. మంగళవారం రోజు ఈ పర్వదినం రావడం విశేషంగా భావిస్తున్న భక్తులు ప్రత్యేక పూజలు, హనుమాన్ చాలీసా పారాయణాలు, సుందరకాండ పఠనాలతో స్వామివారిని ఆరాధిస్తున్నారు. ఉదయం 08:55 గంటల నుంచి మధ్యాహ్నం 01:59 గంటల వరకు పూజకు శుభ ముహూర్తంగా పండితులు సూచిస్తున్నారు. తమలపాకులు, వడమాలలు, బూందీ లడ్డూలతో పూజలు నిర్వహించి శ్రీరామ నామస్మరణతో ఆంజనేయుని కరుణ కటాక్షాలు పొందవచ్చని విశ్వాసం. భక్తి శ్రద్ధలతో స్వామివారిని ఆరాధిస్తే కష్టాలు తొలగి సుఖశాంతులు కలుగుతాయని భక్తులు నమ్ముతున్నారు.

